## తొలి సినీ నేపథ్యగాయని
## శ్రీమతి రావు బాల సరస్వతీ దేవి గారి మాటల్లో.....



ఒక ప్రోగ్రాం విషయంలో నేను నిజామాబాద్ వెళ్ళాల్సి వచ్చింది. నా రాక తెలిసి అమృతలత గారు నన్ను తన ఇంటికి ఆహ్వానించారు.

ప్రముఖ చిత్రకారులు, సోదరులు 'బాలి' ద్వారా - అంతకు ముందు వారం రోజుల క్రితమే ఫోన్లో పరిచయమైన అమృతలత నా అభిమాని అని తెలిసి - ఆమె ఆహ్వానాన్ని తిరస్కరించలేకపోయాను.

4-1-2006 తేదీన అమృతలతగారింటికి వెళ్లాను! అదే నేను ఆమెను మొదటిసారిగా చూడటం. నేను కారు దిగగానే నన్ను రిసీవ్ చేసుకోవడానికి చాలామంది మహిళలు వాళ్ళింటి వాకిట్లో కన్పించారు. వాళ్ళందరూ తన ఫ్రెండ్సనీ, బంధువులనీ పరిచయం చేశారు ఆమె.

మాటల మధ్యలో - వాళ్ళందరూ కలిసి, ఒకటీ రెండూ కాదు - దాదాపు అయిదారు విద్యాసంస్థల్ని నడిపిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయాను.

**ఈ రోజుల్లో ఒక్క తల్లి కడుపున పుట్టిన పిల్లలే సఖ్యంగా వుండడం లేదు. అలాంటిది... అంతమంది ఎలాంటి ఈర్ష్యా ద్వేషాల్లేకుండా నవ్వుతూ తుళ్లుతూ కాలం గడపడం విస్మయం కల్గించింది.**

నా పాటలపై పోటీ పెట్టుకుని, దానికి నన్నే 'న్యాయ నిర్ణేత'ని చేయడం - నేను పాడే విధానం ఎలా వుంటుందో 'ఒక్కవాక్యం'లో చెప్పాలని పోటీపెట్టడం... తదితర కార్యక్రమాలతో, వాళ్ళంతా 'ఓ జాయింట్ ఫ్యామ్లీ'లా నవ్వుతూ తుళ్ళుతూ - నన్నలరించిన తీరు నన్ను మంత్ర ముగ్ధురాల్ని చేసింది.

వేదికలపై పూలమాలలూ, శాలువలూ, మెమెంటోలూ, పొగడ్తలూ, సన్మానాలూ - ఇలాంటివెన్నో - నేను పొందినప్పటికీనీ - 'ఇల్లే వేదిక'ని చేసి - నా పట్ల తమ అభిమానాన్ని చాటుకున్న 'ఐడియల్ ఎజుకేషన్ సొసైటీ' సభ్యుల ఆత్మీయత నాకో చక్కని అనుభూతిని మిగిల్చింది.

**వాళ్ళని చూశాక అన్పించింది - మహిళలు తలచుకుంటే- సంఘటితంగా దేన్నైనా సాధించగలరని.**

**-రావు బాలసరస్వతీదేవి.**

*About the promoter....*



అమృతలత ఎక్కడా తొణకరు! ఎట్టి గడ్డు పరిస్థితుల్లోనూ తన స్థైర్యాన్ని సడలనీరు !

అలాంటి మేరునగధీర..... పిల్లల టాలెంట్‌షో సమయంలో- లంకాదహనం లాంటి నాటికల్లోనో- పిల్లలు 'కాండిల్ డాన్స్' లాంటివి చేయాల్సి వచ్చినప్పుడో- ఒక రకమైన 'ఆందోళన'కి గురవుతారు !

ముఖ్యంగా నిప్పుకు సంబంధించిన ఐటమ్స్ ప్రదర్శించే సమయాల్లో - గబగబా స్టేజీ దగ్గరికి వెళ్ళి - తన చుట్టూ వున్నవారిని అలర్ట్‌చేస్తారు! స్టేజీ పక్కనే డ్రైవర్లనీ, క్లీనర్లనీ ఇసుక సంచుల్తో - నీటి పైపుల్తో సిద్ధంగా వుండమంటారు ! ఆ ఐటమ్ పూర్తయ్యేదాకా ఆమె దృష్టి.... విద్యార్థుల చేతుల్లోవుండే కాండిల్స్ మీదే వుంటుంది ! అలా పిల్లల **సేఫ్టీవిషయంలో ఆమె జాగ్రత్త అలాంటిది.**

★★★★★

సాధారణంగా చాలా స్కూళ్ళలో 'టాయిలెట్స్' ఎక్కడో ఏ మూలో ఉంటాయి కాబట్టి - వాటి నిర్వహణా తీరు అధ్వాన్నంగా ఉంటుంది.

కానీ 'విజయ్' లో మాత్రం టాయిలెట్స్ అన్నీ - ఆ స్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలతగారి ఆఫీస్ పక్కనే ఉంటాయి.

'ఎందుకిలా ?' అని అడిగితే -

'టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉంటే - మొదటగా వాసనొచ్చేది నాకే ! అది నా దృష్టికి రావాలన్న ఉద్దేశ్యంతోనే వాటి పక్కనే నా ఆఫీస్ రూం ఏర్పాటు చేసుకున్నాను.' అంటారు ఆవిడ నవ్వుతూ.

ఒకవేళ ఎప్పుడైనా వాసనొస్తుందీ అనిపిస్తే - వెంటనే - ఆదేశాలు జారీచేస్తారు. అలా చదువొకటే కాదు - **పిల్లల వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో కూడా అంత శ్రద్ధ చూపిస్తారు ఆమె.**

**-తుర్లపాటి లక్ష్మి**



తనలో ఎంత ఆకర్షణ వుందో - తనని వదిలి వెళ్ళాలనుకున్నప్పుడే తెలుస్తుంది !

తనలో ఎంత ఆత్మీయత వుందో ఆమె 'క్షమ'లో అర్థమవుతుంది.

తను ఎంత ప్రేమిస్తుందో తనకి దూర మయ్యాకే తెలిసి వస్తుంది !

తనది ఎంత పట్టుదలో - విజయ్ సిల్వర్‌జూబ్లీ 'ఫోకస్' మ్యాగజైన్ చూసినపుడే తెలిసిపోతుంది.

-టి. కవితాదివాకర్.

బహుమతి పొందిన వాక్యం:

ఎంత పట్టుకోవాలని చూసినా - ఎవరికీ అందకుండా - మెత్తగా చేజారిపోయే - పాదరసం లాంటిది... రావు బాలసరస్వతీదేవిగారి గొంతు !

-అల

About the Promoter...

# ఎలా నమ్మనూ !?



ఆరిపోయే దీపాలకు
తన అరచేతులడ్డుపెట్టి
వారి జీవితాల్లో అమృతం నింపిన
**ఈ సంజీవిని** కన్నా- **'అమృతం'**
మిన్న అంటే... ఎలా నమ్మనూ !?

మెచ్చుకోలునైనా - హెచ్చరికనైనా
పొరపాటునైనా - తడబాటునైనా
మృదువుగా సరిదిద్దే
**తన తీయని మాటల** కన్నా - **'తేనె'**
తీయగా వుంటుందంటే - ఎలా నమ్మనూ!?

పట్టుపట్టరు -
పట్టిన పని వదలరు!
ప్రతి పనీ సకాలంలో - సమర్థవంతంగా
నిర్వహించే **తన పట్టుదల** కన్నా - **'ఉడుం పట్టు'**
మిన్న అంటే... ఎలా నమ్మనూ !?

ఓ వైపు చికాకులూ చింతలూ
మరోవైపు విమర్శలూ - ప్రశంసలూ
ఒడిదుడుకులకూ ఆటు పోట్లకూ ధీటుగా నిలిచే
**తన హృదయం** కన్నా- **'ధరణి'**కి
సహనం మిన్న - అంటే ఎలా నమ్మనూ !?

అడగందే అమ్మయినా పెట్టదు
అందరి అవసరాలనూ ఒకంట గమనించి
అడగక ముందే అభయహస్తమందించే
**ఈ చల్లని అమ్మ** కన్నా - **'మంచూ, మంచి గంధం'**
చల్లన అంటే... ఎలా నమ్మనూ !?

కులమత భేదాలు లేవు
ఈర్ష్యాద్వేషాలు కానరావు
పేదనీ గొప్పనీ తేడా అసలే లేదు
**తన స్వచ్ఛమైన నవ్వు** కన్నా - **'మల్లెపువ్వు'**
తెల్లనంటే.... ఎలా నమ్మనూ !?

చదువుల్లో, చదివించడంలో
సంస్కారంలో, సాహిత్యంలో
వివేకంలో, విజ్ఞానంలో... ఎంతో ఎదిగికూడా
ఒదిగివుండే - **ఈ విజయ్ విజేత** కన్నా- **'ఎవరెస్ట్'**
ఎత్తంటే.... ఎలా నమ్మనూ !?

**-ఆర్. విజయ.**

## First of its kind and the best is... **SHE**



*She struggled and walked under the scorching sun,*
*on uneven ground to provide shadow and shelter!*
*People have become increasingly self centred - no fellow feeling.*
*But, perhaps for the first time*
*with a sense of gesture to the society,*
*as every one owes, like rivers and trees render - paved and*
*promoted premier institutions profusely*
*to prepare and produce great individuals*
*to prove and improve and to forge ahead in life !*
*Wily people who are on the lookout of loopholes*
*also choose to praise her efforts and performances !*
*A leader to many.... in self - assured style of living !*
*A noble stature with divine views... to give and forgive !*
*A profounder.... keeping the efforts to go on unabated !*
*A **story** teller, a **playlet** presenter, a **novel** finder and*
*an **editor** - unique of its kind on any subject !*

*SHE IS INFACT.... BEYOND DESCRIPTION !!*
*AN ABSOLUTE ARCHITECT... HER NAME IS 'AMRUTHA'!!*

***– S. Hari Prasad,*** *M.Com., LL.B.*



**అ**మృతలతగారు ఉపన్యాసాలంటే అంతగా ఆసక్తిచూపరు. సాధారణంగా మైకుకి ఆమడ దూరంలో ఉంటారు. పోనీ ఉపన్యాసాలంటే బెరుకా అనుకుందామనుకుంటే - వందేమాతరం వందేళ్ళ సభలో - 'పొదరిల్లూ మాది' అని ఆవిడ ఇచ్చిన ఉపన్యాసం శ్రోతల్ని ఆలోచింపచేసింది.... మేధావుల ప్రశంసల్నీ అందుకుంది.

"ఇంకాసేపు మాట్లాడ్తే సొమ్మోం పోతుందీ" అంటే -

చిన్నగా నవ్వి:

"ఉపన్యాసమిచ్చేప్పుడు ముఖ్యంగా ఉపన్యాసకులు చాలామంది ఉన్నప్పుడు - 'టైమ్‌సెన్స్' ఉండాలి. గంటల తరబడి ఇచ్చే ఉపన్యాసాలు శ్రోతల ఓపికని హరిస్తాయి! 'అయిదు' నిమిషాల వ్యవధిలో కూడా మనం చెప్పదలచుకున్న భావాన్ని చెప్పొచ్చు!" అంటారు సున్ని తంగా.

సాధారణంగా ఉపన్యాసాలని తప్పించుకోజూసే ఆమె - తప్పనిసరిగా మాట్లాడాల్సిన అవసరం ఏర్పడితే - చెప్పాల్సింది మూడు ముక్కల్లో క్లుప్తంగా చెప్పి ముగిస్తారు. పిల్లల విషయంలో కూడా అలాగే తర్ఫీదునివ్వమంటారు!

**-కె. విజయలక్ష్మి**

"When I give a lecture, I accept that people look at their watches, but what I do not tolerate it when they look at it and raise it to their ears to find out if it has stopped"

***-Marcel Achard***

## About Promoter.....



**అమృతా,**

సిల్వర్‌జూబ్లీకి నా స్పందన ఏదైనా రాయమన్నావు ! ఏమి రాయనూ ?

నీవూ నేనూ కలిసివుంది కేవలం రెండు మూడు సంవత్సరాలే.... అదీ... తెలిసీ తెలియని వయసులో !

కానీ నేడు -

**నేను నిన్ను నీ 'అమృతవర్షిణి'లో చూస్తున్నాను.**

ప్రఖ్యాత గాయకులు డా॥ యస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారు నీ పుస్తకానికి రాసిన ముందుమాటలో-

**'ఆమె సంపాదకీయాల్లో - మనసు పొరలను మూలమూలల నుండి స్కాన్‌చేసి - ఏ మూల ఏ రోగముందో- దానికి మందేమిటో చెప్పే సైకాలజిస్ట్ కన్పిస్తాడు.'** అన్నమాటలూ...

యండమూరి వీరేంద్రనాథ్ గారు రాసిన ముందుమాటలో-

**'ఈ రచయిత్రిలో పరిశీలనాశక్తి ఒక ఇంద్రధనుస్సులా కనపడ్తుంది. ఈమె వ్యక్తిత్వ వికాస పుస్తకాలు రాయకపోవడం మాలాంటి రచయితల అదృష్టం.'**

అన్న వాక్యాలూ చదివిన తర్వాత - నిజాన్ని ఇంత నిజాయితీగా వ్యక్తపరిచిన వారికి ముందుగా నా అభినందనలు తెలుపుతున్నాను.

ఈ పుస్తకంలో ఒక్కొక్క కొటేషన్ ఒక్కొక్క స్వాతిచినుకు.

నీ 'నమ్రత' సంపాదకీయంలో....

'అణకువ, నమ్రత - రెండూ ఒకటికావు! ఒకదానికొకటి పర్యాయ పదాలుగా వాడే ఆ రెండు పదాల అర్థాల్లో - నిజానికి ఎంతో వైరుధ్యం ఉంది' - అంటూ ఆ పర్యాయ పదాల్లో వున్న తేడాని చక్కగా విడమరిచి చెప్పావు !

యస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్టు -నీ **'అమృతవర్షిణి' ప్రతి ఇంట్లో ఉండవలసిన పుస్తకం.** నీ సంపాదకీయాలన్నీ రాబోయే తరాలు మిస్ అవకుండా పుస్తకరూపంలో వచ్చేందుకు శ్రమించిన మిత్రులందరికీ నా కృతజ్ఞతలు.

**నువ్వు పిల్లల పట్ల చూపే ప్రేమ, ఆప్యాయతలే నిన్నీస్థాయికి తెచ్చాయేమోననిపిస్తోంది.**

ఈ ఇరవై అయిదు సంవత్సరాలలో ఇంతింతై వటుడింతై అన్నట్లు స్కూల్ స్థాయి నుండి నాల్గు ఇంజనీరింగ్ కాలేజీల స్థాయిదాకా ఎదిగిన నీ విజయ్ సంస్థలను చూస్తూంటే నాకు గర్వంగా ఉంది. నువ్వు ఇంకా ఇంకా ఎంతో ఎంతో ఎదగాలని ఆశిస్తూ....

అభినందనలతో -

నీ నేస్తం,

**అమృతజ్యోతి.**

తేదీ: 18-3-2006

## అమృతలత రచనలు....





సృష్టిలో తీయనిది-(ఆంధ్రజ్యోతి వీక్లీ 'నవలా ప్రియదర్శిని'- సీరియల్)-వెల: రూ॥40/-





స్పందన -(వివిధ వార పత్రికలలో ప్రచురింపబడిన కథల సంపుటి) వెల: రూ॥50/-





స్కూల్ పెట్టి చూడు -(ఆంధ్రభూమి వీక్లీలో ప్రచురింపబడిన నాటికల సంపుటి) వెల: రూ॥60/-





అమృత వర్షిణి (అమృత్ కిరణ్ పక్ష పత్రిక - సంపాదకీయాల సంపుటి) వెల: రూ॥30/-